క్లుప్తంగా

ఎన్నికల నిబంధనలు పాటించాలి



ఎన్నికల నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజేంద్రప్రసాద్

పెదవేగి : ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని పెదవేగి ఎస్సై వి రాజేంద్రప్రసాద్ అన్నారు. పెదవేగి మండలం న్యాయంపల్లిలో ఎన్నికల నిబంధనలపై గ్రామస్తులకు పెదవేగి ఎస్సై రాజేంద్ర ప్రసాద్ శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించ వద్దని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

వ్యాధులపై అవగాహన ఉండాలి



ఉంగుటూరులో నిల్వ నీటిని తొలగిస్తున్న సిబ్బంది

ఉంగుటూరు : వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం ఉంగుటూరులో ఇంటింటికీ వెళ్లి కాలానుగుణంగా వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నీరు నిల్వ లేకుండా వారానికి ఒక రోజు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఆశ కార్యకర్తలు లక్ష్మీకుమారి, దేవి, శ్యామలలు పాల్గొన్నారు.

బీఈడీ కళాశాల అధ్యాపకుడు అగస్టీన్ మృతి

దెందులూరు: సోమవరప్పాడు సెయింట్ జాన్స్ బీఈడీ కళాశాల అధ్యాపకుడు, ఎంఈఎఫ్ పూర్వపు జిల్లా అధ్యక్షుడు దిరిశిన అగస్టీన్ (55) శుక్రవారం మృతి చెందారు. ఆయనకు భార్య, పిల్లలున్నారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన మృతి చెందారు. ఆయన మృతికి పలువురు అధ్యాపకులు, విద్యార్థులు సంతాపం తెలిపారు.

దోసపాడు దళితులకు న్యాయం చేయాలి



ఎస్సీ కమిషన్ ఆఫీస్ డీడీకి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): దెందులూరు మండలం దోసపాడు దళితపేదలపై పోలీసులు వేధింపులు ఆపాలని, అసైన్మెంట్ భూములు స్వాధీనపరచాలని, వేధిస్తున్న భూస్వాములపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్ జోక్యం చేసుకోవాలని కోరుతూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ బృందం శుక్రవారం విజయవాడలోని ఎస్సీ కమిషన్ ఆఫీస్ డీడీకి వినతిపత్రం అందించారు. ఎన్నో సంవత్సరాలుగా దోసపాడు దళితులు తమ భూములను తమకు అప్పగించాలంటూ పోరాటం చేస్తున్నారని తెలిపారు. భూములు కోల్పోయిన దళితులపై పోలీసులు తీవ్ర వేధింపులకు పాల్పడుతున్నారని, ఆరు అక్రమ కేసులు బనాయించి, భూస్వాములను వదిలేశారని పేర్కొన్నారు. దోసపాడు పేదలకు న్యాయం చేయాలని ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కోరారు. వీరిలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి, స్థానిక దళిత నాయకులు ఉన్నారు.

బీసీల పక్షపాతి సీఎం జగన్

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురుతుందని, ఒక ఎంపీ, ఏడు అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుంటుందని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్, ఉండి నియోజకవర్గం పరిశీలకురాలు పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి అన్నారు. ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని విజయాన్ని కాంక్షిస్తూ ఏలూరు వన్‌టౌన్ 7వ డివిజన్‌లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లో ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఏలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆళ్ల నాని చేసిన అభివృద్ధిని తెలియజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీల పక్షపాతిగా ఉంటూ రాష్ట్రంలో ఏకంగా 11 ఎంపీ స్థానాలకు బీసీలకే కేటాయించారని, 50కిపైగా ఎమ్మెల్యే సీట్లు ఇవ్వటం ద్వారా బీసీలను రాజకీయంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. కార్పొరేటర్, పార్టీ క్లస్టర్–1 మహిళా అధ్యక్షురాలు పిల్లంగోళ్ల శ్రీదేవి, పార్టీ ఉక్కుసూరి రమేష్, కొల్లిపర భగవాన్, సైదు కొండ, మేరుగు ప్రేమ్, ప్రభాకర్, భాస్కర్, కోలా లక్ష్మి, మరియమ్మ, మేరుగు కుమారి, దుర్గమ్మ తదితరులు ఉన్నారు.

చంద్రబాబువి కుట్రపూరిత రాజకీయాలు

ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: కుట్రపూరిత రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబునాయుడు అని, రానున్న ఎన్నికల్లో ఆయన్ని తరిమికొట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గుండుగొలనులోని శుక్రవారం సాయంత్రం మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా డోకల వారి వీధి, పలు ప్రాంతాల్లో వాసుబాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలుకగా, మహిళలు హారతులు పట్టారు. ఐదేళ్లలో ఇంటింటా జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వారి సమస్యలను వాసుబాబు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు రెండు బటన్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కి విజయాన్ని అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా గ్రామంలో జరగని అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి గడపకూ చేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జగన్ అర్హులందరికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా, నిస్వార్థంగా, రాజకీయాలకుతీతంగా అందించారని వివరించారు. లబ్ధిదారుకు పింఛన్లు అందకుండా చంద్రబాబు అండ్ కో పాపం మూట కట్టుకుందని విమర్శించారు. వలంటీర్లపై చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు అక్కసు వెళ్లగక్కి వారి పతనానికి వారే పునాది వేసుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు ముదుండి సూర్యనారాయణరాజు, టీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నౌడు వెంకటరమణ, ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుతరామారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువూరి సత్యనారాయణరాజు, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, డీసీసీబీ కందులపాటి రాజీలు, మండల బాధ్యుడు పుప్పాల కార్తీక్, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, మండల సర్పంచుల చాంబర్ అధ్యక్షురాలు పాము సునీతామాన్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, సూరప్పగూడెం సర్పంచ్ నాయకులు దోకల మురళి, నల్ల శ్రీను, నల్ల శంకర్, జహీర్, గొటికల మురళీ, మద్రాపు బాబు, బొబ్బిలి శ్రీను, దోకల సుబ్రహ్మణ్యం, నాగనబోయిన కృష్ణ, సత్తా నరసింహులు, కొత్తపల్లి చంద్రమౌళి, ఎంపీటీసీలు గంటా శ్రీను, ఆజామ్, పాల్వాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గుండుగొలను : సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వాసుబాబు



గుండుగొలను : దోకలవారి వీధిలో అవ్వను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



ఉంగుటూరు : ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ఉంగుటూరులో ఎన్నిల ప్రచారం

ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఎమ్మెల్యే వాసుబాబు సోదరుడు పార్టీ నేత పుప్పాల పుండరీకాక్షుడు, పార్టీ మండల కన్వీనర్ మరడ మంగారావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, నాయకులు దొంతొంటి సత్యనారాయణ, డి.లక్ష్మీనారాయణ, రంగు వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ బాజీ, కోరాడ శివ, శ్రీరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం వృద్ధే లక్ష్యం



ఓటింగ్‌పై కళాజాత బృందం ప్రదర్శన

భీమడోలు: వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపే లక్ష్యంగా శుక్రవారం సాయంత్రం కోడూరుపాడు, దుద్దేపూడి గ్రామాల్లో కళాజాత బృందం కళాకారులు బుర్రకథ ద్వారా అవగాహన కల్పించారు. అన్నిప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచి స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు డీపీఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఏలూరు కీర్తన కల్చరల్ సొసైటీ బృందం నాయకులు యడవల్లి కృష్ణ వరప్రసాద్, చిరంజీవిలు స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. శక్తివంతమైన ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పడంతో ప్రజలంతా భాగస్వామ్యులు కావాలని, అర్హులంతా ఓటు వేయాలని కోరారు. ఓటర్లంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా పోలింగ్ శాతం పెరుగుతుందని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి రాజకీయ పార్టీలు, ప్రజలు నడుచుకోవాలని సూచించారు. ఎంసీసీ నిబంధలనల ఫిర్యాదులను సి విజిల్ యాప్ ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. 85ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటినుంచే ఓటువేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. మండల స్థాయి అధికారులు, సచివాలయఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో విజయానికి సైనికుల్లా కృషి చేయాలి

పెదపాడు: రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు తెలిపారు. పెదపాడు మండలంలోని వసంతవాడలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పాటుపడాలని పిలుపు నిచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి విశేష కృషి చేసినట్లు తెలిపారు. కార్యకర్తలంతా ఎన్నికల సమరానికి సమాయత్తం కావాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ముక్కు సత్యన్నారాయణ అందించిన టీషర్టులను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యన్నారాయణ, ఎంపీటీసీ కలపాల ఆదిలక్ష్మి, స్థానిక నాయకులు సంబంగి శ్రావణ్ కుమార్, చింతల ఆనంద్, ఉపసర్పంచ్ ఫణీంద్ర, తుమ్మల గోపాలకృష్ణ, అయూబ్‌ఖాన్, బత్తుల ఏసురాజు, గంగాడ వెంకట్రావు పాల్గొన్నారు.



వసంతవాడలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న కొఠారు రామచంద్రరావు

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి



పూళ్లలో కవాతులో పాల్గొన్న ట్రైనీ డీఎస్పీ విద్య, సీఐ బీబీ రవికుమార్, ఎస్సై వై.సుధాకర్



దుద్దేపూడిలో కవాతు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, భద్రతా దళాలు

భీమడోలు: రానున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని ఏలూరు ట్రైనీ డీఎస్పీ బి.విద్యా అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో భాగంగా శుక్రవారం సాయంత్రం డీఎస్పీ బి.విద్య ఆధ్వర్యంలో సీఐ బీబీ రవికుమార్, ఎస్సై వై.సుధాకర్‌లు సాయుధ దళాల సిబ్బది, పోలీస్ సిబ్బంది కోడూరుపాడు, దుద్దేపూడి, పూళ్ల పంచాయతీ పరిధి గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, విఘాతం కలిగించేలా కార్యకలాపాలు చేస్తే చర్యలు తప్పవంటూ పురవీధుల్లో పోలీస్ కవాతు చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రజలకు కల్పించిన ఓటు హక్కును వారు నిర్భయంగా, నిష్పక్షపాతం వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో రాజకీయ నాయకులు ఎన్నికల నిబంధనలు పాటించాలని, వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. సీఐ బీబీ రవికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పోలీసు నిఘా పెంచామన్నారు. రహదారులపై ప్రయాణించే తరుణంలో ప్రతి ఒక్కరూ రూ.50 వేలకు మించి నగదు, రూ.10 వేలకు మించి గిఫ్ట్‌లను తీసుకెళ్లడం నేరమన్నారు. ఎక్కువ మొత్తం తీసుకెళ్లాల్సి వస్తే సరైన ఆధారాలతో వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, సాయుధ దళాల పోలీసులు పాల్గొన్నారు.

సహజ పానీయాలే మేలు

టి.నరసాపురం: సహజ పానీయాలే ఆరోగ్యానికి మేలు అని భూక్యా గోపయ్య, సక్రమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భూక్యా వేణు గోపాల్ నాయక్ అన్నారు. కృష్ణాపురంలో బంజారా బజరంగీ భేరి, భూక్యా గోపయ్య సక్రమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. జరబల చందా నాయక్‌తో కలిసి భూక్యా గోపయ్య, సక్రమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భూక్యా వేణు గోపాల్ నాయక్ బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. జరభల పూర్ణయ్య, దేశావత్ వెంకట్ పాల్గొన్నారు.

ప్రతిపక్షాల మోసపూరిత వాగ్దానాలను నమ్మవద్దు

దెందులూరు: ప్రతి గ్రామంలో అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, నవరత్నాలు మరింతగా అమలయ్యేందుకు జగనన్న ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ కోరారు. శుక్రవారం రాత్రి దెందులూరులో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, నాయకులు ఆధ్వర్యంలో నేను సిద్ధం- మా ఊరు సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, నాయకులు ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, అమలైన పథకాలను వివరించారు. రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోరుకునే ఏకైక నేత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. ప్రతిపక్షాలు మోసపూరిత వాగ్దానాలతో కూటమిగా వస్తాయని, మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తాయని వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, ఎంపీటీసీ తాళ్ళూరి నాగరాజు, కోఆప్షన్ మెంబర్ తాళ్ళూరి ఆనంద్, జిల్లా కార్యదర్శులు కట్టా ఏసుబాబు, చల్లా మేరి రాజు, సప్పా మురళీ, మండల నాయకులు యువజన విభాగం మండల అధ్యక్షుడు గొరిపర్తి శ్రీనివాస్, నిట్టా గంగరాజు, కొంగర రత్నకుమార్, నాయకులు తొత్తడి కృష్ణ, ఐనంపూడి రాము, కమ్ముల రవి, గుంపుల ఇస్రాయేలు, బళ్ళ విజయ్ కుమార్, మాగంటి రాజు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌కు ఘన స్వాగతం : దెందులూరు విచ్చేసిన జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీకి స్థానిక వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తూర్పుకాపుల కాలనీ, ఎస్ఎంఆర్ నగర్, కాశీకాలనీలో ఆమె పర్యటించారు. గోపన్నపాలెంలో మేమంతా సిద్ధం కార్యక్రమంలో సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరి కుమార్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగు వీరాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొండేటి గంగాధరబాబు, ఎంపీటీసీ సువ్వా ప్రభుదాసు, ఏనుగు అంజలి ప్రసాద్, కామా కుమార్, తోట పద్మారావు, వీరంకి సత్యనారాయణ, మాగంటి కృష్ణమోహన్, మోర్ల సుబ్బారావు, కడిమి రామాంజనేయులు, ఏనుగు మల్లేశ్వరరావు, ఎర్రమిల్లి లాజర్, నోముల రమేష్, ఎర్రమిల్లి ఇస్రాయేలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దెందులూరులో ప్రచారం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం, గంగరాజు, నాయకులు



గోపన్నపాలెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కామిరెడ్డి నాని తదితరులు

సేవలను విస్తృతం చేయాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల కోసం సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని డీఈఓ ఎస్ అబ్రహాం సూచించారు. డెమోక్రటిక్ పీఆర్‌టీయూ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ గ్జేవియర్ పాఠశాలలో పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు మజ్జిగ పంపిణీ చేశారు. ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎల్ శ్రీకాంత్, డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, ఆజాద్, కె.రాంబాబు పాల్గొన్నారు.

దోమల నివారణతో వ్యాధులు దూరం

ఏలూరు రూరల్ : డెంగీ, మలేరియా, చికున్ గున్యా, మెదడువాపు తదితర వ్యాధులను అరికట్టాలంటే దోమలను నివారించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు అన్నారు. శుక్రవారం సత్రంపాడు ఎంఆర్‌సీ కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ వేసవి కాలంలో దోమల ప్రభావం పెరిగితే విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఇళ్లు, భవనాల పరిసరాల్లో నీటి నిల్వ ఉండే డ్రమ్ములు, నూతులు, టైర్లు, పగిలిపోయిన వస్తువులు, కొట్టిన కొబ్బరి బొండాలు, సంపులు, రుబ్బురోళ్ల ప్రాంతాల్లో దోమలు ఉధృతి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. నీరు నిల్వ లేకుండా ప్రజలు చర్యలు తీసుకుని, పరిశుభ్రత పాటిస్తే దోమల వ్యాప్తికి అడ్డుకట్ట పడుతుందని అన్నారు. రాత్రి వేళ దోమ తెరలు, మస్కిటో కాయిల్స్ వాడడం వల్ల దోమ కాటు నుంచి రక్షించుకోవచ్చని సూచించారు. వేసవి కాలంలో ఎండలో తిరగకుండా, ద్రవ పదార్థాలు సేవించాలన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తులు వైద్యుడిని సంప్రదించి, విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అనంతరం కాలనీలో ర్యాలీ నిర్వహించి దోమల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ పార్వతి, హెల్త్ సూపర్‌వైజర్లు జి.శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ ఎం శ్రీనివాసరావు, రాజేంద్ర ప్రసాద్, నాగదుర్గమ్మ, సుజాత, ప్రమీల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సత్రంపాడులో దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి

గణపవరం: అన్ని వర్గాల ఆదర్శ నేత, సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమర యోధుడు బాబూజగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం మండలం కోమట్లపాలెంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం అరుంధతీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వాసుబాబు మాట్లాడుతూ సామాన్య, నిరుపేద కుటుంబంలో మారుమూల కుగ్రామంలో జన్మించి ఉపప్రధానిగా బాధ్యతలు నిర్వహించిన జగ్జీవన్‌రామ్ దేశానికే గర్వకారణంగా నిలిచారన్నారు. వాసుబాబుతోపాటు పలువురు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాకరశ్యాంసన్, ఐఎస్‌రాజు, అరుంధతీ యువజన సంఘ నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

● గణపవరం చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీకాలేజిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ నిర్మలకుమారి, వైస్ ప్రిన్సిపాల్ మధురాజు, అధ్యాపకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి జి.వెంకట రమణ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ చైతన్య, న్యాక్ కోఆర్డినేటర్ టి.అక్కిరాజు, అధ్యాపకులు స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ఉంగుటూరు: నారాయణపురం దళితవాడలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరిలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, గ్రామమాజీ ఉపసర్పంచ్ అడపా శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షుడు పైడి అరుణకుమార్, ఎంపీటీసీ సభ్యులు అరివెల్లి మహలక్ష్మి దానయ్య, దళితపేట పెద్దలు, చేపల ఏసురత్నం, మారంపూడి సుధాకర్, దుబాకుల రవిబాబు, మద్రి గంగరాజు, జుత్తుగ కొండలరావు, ఆరుగొల్లు లక్షణరావు పాల్గొన్నారు.

● ఉప్పాకపాడు పాఠశాల వద్ద బాబూజగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. ఉపాధ్యాయుడు అబ్బు శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు. నారాయణపురం అరుంధతి కాలనీలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ఉండ్రాజవరపు బుజంగరావు, లేకూరి ఆశీర్వాదం, ఉండ్రాజవరపు మునలయ్య, స్థానికయువకులు పాల్గొన్నారు.

● ఉంగుటూరు, గోపినాథపట్నంలో జగ్జీవన్‌రామ్ విగ్రహాల వద్ద జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఉంగుటూరులో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు పెనుగొండ బాలకృష్ణ, సందక రాంబాబు, గోపినాథపట్నంలో సర్పంచ్ పుత్సకాయల విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ఇవ్వాలి

దెందులూరు: భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న ప్రకటించాలని సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు అన్నారు. శుక్రవారం గాలాయగూడెంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి సర్పంచ్, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి, 9వ వార్డు మెంబర్ కొండపల్లి శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలు చిరకాలం గుర్తుండేలా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు



కోమట్లపాలెంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



గాలాయగూడెంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు